TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్: హైదరాబాద్    సంపుటి : 01    సంచిక : 55    గురువారం 10-10-2024    పేజీలు : 5    వెల :4/-

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

# నాటి నిర్లక్ష్యమే నేటి నిరుద్యోగానికి కారణం



- ఆ కొరివి దెయ్యాన్ని రెండు సార్లు సీఎం చేశారు: రేవంత్ రెడ్డి
- డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను అందించిన రేవంత్
- కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ముఖ్యమంత్రి

**హైదరాబాద్:** తెలంగాణ నిర్మాణంలో టీచర్లు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా మారనున్నారు.తెలంగాణ ఉ ద్యోగాలు రావాలంటే కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పానని, చెప్పినట్టుగానే కెసిఆ ర్, కెటిఆర్, హరీష్‌రావు, కవిత కొలువులను ఊడగొట్టానని సిఎం రేవంత్ అ న్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రా వాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారని, నిరుద్యోగులు అనుకున్నట్టుగానే 90 రోజుల్లో 30 వేల కొలువులు భర్తీ చేసి నియామకపత్రాలు అందించామని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేసులు వేసి డిఎస్‌సి నోటిఫికేషన్‌ను అడ్డుకోవాలని కొంద రు కుట్రలు చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ నిర్మాణంలో టీచర్లు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా మారబోతున్నారని ఆయన పేర్కొన్నారు. డిఎస్‌సి విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కా రం పెట్టుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు.డిఎస్‌సి విజేతలను చూస్తే దసరా ముందే వచ్చినట్లు అనిపిస్తోందని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు గత పదేళ్లు కోరి కొరివిదెయ్యాన్ని తెచ్చుకున్నారని సిఎం రేవం త్ తెలిపారు. ఆ కొరివి దెయ్యాన్ని రెండుసార్లు ముఖ్యమంత్రిని చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదని సిఎం రేవంత్ ఆరోపించారు. బుధవారం ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. టీచర్లకు సిఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. నియామక పత్రాలు పంపిణీకి ముందు సిఎం రేవంత్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశిస్తే నిరాశే ఎదురయ్యిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చిందని సిఎం ధ్వజమెత్తారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తయిందని ఆయన విమర్శించారు.డిఎస్‌సి ద్వారా 65 రోజుల్లో 10,006 ఉద్యోగాల నియామక ప్రక్రియ పూర్తి చేశామని, తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర కీలకంగా మారిందని ఆయన తెలిపారు. గతంలో విద్యాశాఖలో బదిలీలు, పదోన్నతులు లేవని, విద్యాశాఖ తన దగ్గరే ఉందని, సమస్యలు పరిష్కరించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. టీచర్లే తెలంగాణ వారధులు, నిర్మాతలని ఆయన అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు, నిర్మాతలు అని సిఎం రేవంత్ కొనియాడారు. పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చే బాధ్యత టీచర్లదేనంటూ బాధ్యత అప్పగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల్లో

మిగతా 2లో

# రతన్ టాటా కన్నుమూత

- ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన రతన్ టాటా
- ఆయన మరణవార్తను ధ్రువీకరించిన టాటా సన్స్ గ్రూప్ చైర్మన్ ఎస్ చంద్రశేఖరన్

1991లో 'టాటా సన్స్' చైర్మన్‌గా బాధ్యతలు

- 2012 వరకు టాటా సన్స్ చైర్మన్‌గా కొనసాగిన రతన్ టాటా
- రాష్ట్రపతి, ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖుల సంతాపం



**ముంబై:** దిగ్గజ పారిశ్రామికవేత్త, పలు టాటా గ్రూపు సంస్థల అధిపతి రతన్ టాటా (86) అనారోగ్యంతో కన్నుమూశారు. బుధవారం రాత్రి 11.30 గంటలకు ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తను టాటా సన్స్ గ్రూప్ చైర్మన్ ఎస్ చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. సోమవారం నాడు వయోభారానికి సంబంధించిన పలు అనారోగ్య సమస్యల కారణంగా బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేరిన రతన్ టాటాను ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. అయితే రతన్ టాటా ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించడంతో చికిత్స పొందుతూనే కన్నుమూశారు. రతన్ టాటా 28 డిసెంబర్ 1937న నావల్ టాటా–సోనీ టా దంపతులకు జన్మించారు. విదేశాల్లో చదువు పూర్తయిన తర్వాత రతన్ టాటా మొదట టాటా గ్రూప్ కంపెనీ టాటా ఇండస్ట్రీస్‌లో అసిస్టెంట్‌గా చేరారు.రతన్ టాటా 1991లో 'టాటా సన్స్' చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1991 మార్చి నుండి డిసెంబర్ 2012 వరకు టాటా సన్స్ చైర్మన్‌గా రతన్ టాటా.. టాటా గ్రూప్‌ను నడిపించారు. 1996లో టెలి కమ్యూనికేషన్స్ కంపెనీ అయిన టాటా టెలిసర్వీసెస్‌ను, 2004లో ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ని ప్రారంభించి పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక అడుగులు వేశారు. టాటా గ్రూప్ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో రతన్ టాటాది కీలక పాత్ర. రతన్ టాటా నాయకత్వంలో టాటా గ్రూప్స్ సంస్థ 100 బిలియన్ డాలర్ల విలువైన ప్రపంచ వ్యాపార సామ్రాజ్యంగా ఉన్నత శిఖరాలకు ఎదిగింది.దిగ్గజ పారిశ్రామికవేత్తగానే కాకుండా రతన్ టాటా అంతకుమించి గొప్ప మానవతావాది కూడా. రతన్ టాటా సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌ను స్థాపించారు. రతన్ టాటా సంపాదించిన లాభాల్లో దాదాపు 60 నుంచి 65శాతం దాతృత్వ ప్రయోజనాల

మిగతా 2లో

## కశ్మీరుకు రాష్ట్ర హెూదా కోసం

# తొలి క్యాబినెట్‌లో తీర్మానం



శ్రీనగర్: కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని డిమాండు చేస్తూ ఎన్‌సి–కాంగ్రెస్ ప్రభుత్వం తమ తొలి క్యాబినెట్ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆఓమదిస్తుందని నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఓమర్ అబ్దుల్లా బుధవారం వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి క్యాబినెట్ సమావేశంలోనే జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని

మిగతా 2లో

# రాహుల్ పౌరసత్వంపై సుబ్రహ్మణ్య స్వామి కేసు



# రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్




రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది నోబెల్ బహుమతి (2024) లభించింది. ప్రొటీన్ల డిజైన్లకు సంబంధించిన పరిశోధనలకు గాను శాస్త్రవేత్తలు డేవిడ్ బెకర్, డెమిస్ హసబిస్, జాన్ ఎం. జంపర్‌ను ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఎంపిక చేసినట్టు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది. కంప్యుటేషనల్ ప్రొటీన్ డిజైన్‌కు గాను బెకర్, ప్రొటీన్ స్ట్రక్చర్ ప్రిడెక్షన్‌కు గాను డెమిస్, జంపర్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. వైద్యవిభాగంలో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14 వరకు సాగనుంది. సోమవారం వైద్యశాస్త్రంలో , మంగళవారం భౌతిక శాస్త్రంలో, బుధవారం రసాయన శాస్త్రంలో నోబెల్ పురస్కారాలకు ఎంపికైన వారి జాబితా వెలువడింది. గురువారం సాహిత్య విభాగం సంబంధించి ప్రకటన ఉంటుంది.

# నన్ను చంపాలని చూశారనే ప్రచారం జరిగింది

-చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
-రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా కేంద్రం పెద్దలతో చర్చలు జరిపినట్లు వెల్లడి
-వరద సాయంపై సిగ్గులేకుండా అసత్యాలు మాట్లాడుతున్నారని విమర్శ



వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తనను 53 రోజులు జైల్లో ఉంచాక్కడ తనను చంపాలని చూశారనే ప్రచారం కూడా జరిగిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో అందరికంటే ఎక్కువగా ఇబ్బంది పడింది తానే అన్నారు. ఈరోజు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోదీ సహా ఏడుగురు కేంద్ర మంత్రులను కలిసినట్లు చెప్పారు. గత పాలకుల చేతిలో విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి కేంద్ర సాయం అవసరమని, ఇదే మాటను ఎన్నికల సమయంలోనూ చెప్పానని గుర్తు చేశారు. ఒక విధ్వంసకర వ్యక్తి చేతికి అధికారం వస్తే రాష్ట్రం ఏ విధంగా అతలాకుతలం అవుతుందో ఏపీ ఒక కేస్ స్టడీగా మారిందన్నారు. భావితరాలకు కూడా ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు.సమైక్యాంధ్రప్రదేశ్‌లో మనం చేసిన పనుల వల్ల తెలంగాణ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్నారు. విభజన వల్ల జరిగిన నష్టం కంటే ఒక విధ్వంస పాలన వల్లే మనం ఎక్కువ నష్టపోయామన్నారు. ఎవరికి ఓటు వేస్తే సుస్థిరమైన పాలన వస్తుందో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. విజన్‌తో సంస్కరణలు తేవచ్చన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమంగా తీసుకెళ్లాలన్నారు. మోదీ మూడో సారి గెలవడమే కాకుండా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఉపాధి, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలపై దృష్టి పెడితే మరింత మెరుగైన అవకాశాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.వృద్ధుల కోసం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కింద 6 లక్షల మందికి లబ్ధి చేకూరుతోందన్నారు. మౌలిక సదుపాయాల

మిగతా 2లో

## మోదీ నాకు మంచి మిత్రుడు... చాలా మంచి మనిషి: డొనాల్డ్ ట్రంప్



అమెరికా మాజీ అధ్యక్షుడు, రెండోసారి బరిలో నిలిచిన డొనాల్డ్ ట్రంప్ ప్రధాని నరేంద్రమోదీపై ప్రశంసలు కురిపించారు. ఓ కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్ మోదీ తనకు మంచి మిత్రుడు అన్నారు. ఆయన మంచి మనిషి అని కితాబునిచ్చారు. అతను చాలా గొప్పవాడు అన్నారు. ఆయన ప్రధాని కావడం కంటే ముందు భారత్ అస్థిరంగా ఉండేదని వ్యాఖ్యానించారు.2019లో నిర్వహించిన 'హౌడీ, మోదీ' కార్యక్రమానికి మంచి ఆదరణ లభించిందని గుర్తు చేసుకున్నారు. ప్రధాని మోదీతో పలుమార్లు వేదికను పంచుకున్నట్లు చెప్పారు. ఎవరైనా భారత్ పట్ల బెదిరించిన ధోరణితో మాట్లాడితే మోదీలో స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు.

## ప్రధాని మోడీతో నయాబ్ సింగ్ సైనీ సైనీ భేటీ



నయాబ్ సింగ్ సైనీ బుధవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని, ఇతర బిజెపి సీనియర్ నేతలను కలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అద్భుత విజయం నేపథ్యంలో కొత్త ప్రభుత్వాధినేతగా ప్రమాణ స్వీకారానికి ముందు సైనీ వారితో భేటీ అయ్యారు. మార్చిలో మనోహర్ లాల్ ఖట్టార్ స్థానంలో సిఎంగా బాధ్యతలు స్వీకరించిన, ఒబిసికి చెందిన సైనీ ఎన్నికల్లో పార్టీ గెలిస్తే ఆ అత్యున్నత పదవికి తమ అభ్యర్థి అవుతారని ఎన్నికల సమయంలో బిజెపి సూచించింది. ఢిల్లీలో సమావేశం అనంతరం సైనీ విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ విజయానికి మోడీ విజయాలే కారణమని పేర్కొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# నాటి నిర్లక్ష్యమే నేటి నిరుద్యోగానికి కారణం

34 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపేందుకు తల్లిదండ్రులు సుముఖంగా లేరని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ టీచర్లకంటే అనుభవజ్ఞులు ఉన్నారా? అని ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ.125 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని వాటిని ఈ నెల 11వ తేదీన ప్రారంభించుకోబోతున్నామని ఆయన తెలిపారు. బడ్జెట్‌లో విద్యకు రూ.25 వేలు కోట్లు కేటాయించామన్నారు. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నామని సిఎం- రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నామని గర్వంగా చెప్పుకునేలా వ్యవస్థను తయారు చేస్తామన్నారు. తెలంగాణలో ప్రతి ఏటా 1లక్షా 10వేల మంది ఇంజనీరింగ్ పూర్తి చేసి బయటకు వస్తున్నారని, కానీ, ఉద్యోగాలు పొందలేక చాలామంది ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా శిక్షణ అందించి ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నిరుద్యోగులకు శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పించబోతున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలో గచ్చిబౌలిలో స్పోర్ట్ యూనివర్శిటీని ఏర్పాటు చేయబోతున్నామని సిఎం తెలిపారు. మీరే తెలంగాణ భవిష్యత్ నిర్మాతలు, తెలంగాణ పునర్నిర్మాణానికి మీవంతు కృషి చేయాలని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి కొరివి దెయ్యంగా అభివర్ణించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆ కొరివి దెయ్యాన్ని రెండు సార్లు సీఎం చేశారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను ఆ కొరివి దెయ్యం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవితల ఉద్యోగాలు ఊడితేనే మీ అందరికీ ఉద్యోగాలు వస్తాయని తాను ఆనాడే చెప్పానని రేవంత్ అన్నారు. చెప్పినట్టుగానే తమ ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ పత్రాలు ఇచ్చామని చెప్పారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన 65 రోజుల్లోనే నియామక ప్రక్రియను పూర్తి చేశామని అన్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న 34 వేల ఉద్యోగుల బదిలీలు చేశామని చెప్పారు. ఉద్యోగాలు పొందిన మీ అందరి ఆనందం చూసి కొందరు కళ్లలో నిప్పులు పోసుకుంటారని అన్నారు. కేసీఆర్ కూతురు కవిత లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోతే... ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చుకున్నారని రేవంత్ దుయ్యబట్టారు. కేసీఆర్ బంధువు బోయినపల్లి వినోద్ ఓడిపోతే... ఆయనను ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ చేసుకున్నారని చెప్పారు. మరి, తెలంగాణ కోసం త్యాగం చేసిన నిరుద్యోగ బిడ్డలకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని మండిపడ్డారు. మీ ఇంట్లో సంతోషం ఉండాలి కానీ... పేద ప్రజల ఇళ్లలో సంతోషం వద్దా? అని కేసీఆర్ ను ఉద్దేశించి ప్రశ్నించారు.తాను ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా... పేదలు, నిరుద్యోగుల కోసం పని చేస్తున్నానని రేవంత్ చెప్పారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇస్తే బాగుంటుందని... కానీ, ఆయన అది చేయడం లేదని దుయ్యబట్టారు.

బిల్లా, రంగాలను (కేటీఆర్, హరీశ్) ఊరి మీదకు వదిలి తమ కాళ్లలో కట్టెలు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు నామోషీగా ఫీల్ అవుతున్నారని... ఆ పరిస్థితి మారాలని అన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 25 జిల్లాల్లో ఈనెల 11న యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు.ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ -2024లో ఎంపికైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% మిమ్మల్ని చూస్తోంటే దసరా పండుగ మూడు రోజుల ముందే వచ్చిన ట్లుంది.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు గత పదేళ్లు కోరి కొరివి దెయ్యాన్ని తెచ్చుకున్నారు. ఆ కొరివి దెయ్యాన్ని రెండుసార్లు ముఖ్యమంత్రిని చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదని మండిపడ్డారు.అన్ని అవాంతరాలను అధిగమించి కేవలం 65 రోజుల్లోనే డీఎస్సీ-2024 నిర్వహించి 10,006 మందికి నియామక పత్రాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 34వేల మంది టీచర్ల బదిలీలతో పాటు 21వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించిన ఘనత ఇందిరమ్మ రాజ్యానిదేనని చెప్పారు.నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని, తెలంగాణ వచ్చిన వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాల్సి ఉండగా, మూడేళ్లు ఆలస్యంగా 2017లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి వెంటనే ఫలితాలు ప్రకటించకుండా రెండేళ్ల తరువాత 2019 నియామకాలు జరిపారని విమర్శించారు.చదువుకున్న చదువులకు సార్థకత ఉండే విధంగా విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురానున్నట్లు వెల్లడించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర అత్యంత కీలకమని, ఉపాధ్యాయులు భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే నిర్మాతలని సీఎం అభివర్ణించారు. నాతో పాటు ఇక్కడున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు కేకే తో పాటు చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవాళ్ళమేనని సీఎం గుర్తు చేశారు.మా ప్రభుత్వాన్ని కూలగొట్టాలనుకుంటే ప్రజలు తిప్పికొడతారుమళ్లి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ నేతలు కలలుగంటున్నారని, అది కలే అని అన్నారు. మా ప్రభుత్వాన్ని నిర్ణీత కాలపరిమితికన్నా ముందే కూలగొడతామనుకుంటే ప్రజలే తిప్పికొడతారని హెచ్చరించారు. ప్రజల సంక్షేమం కోసం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తూంటే కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్, ఆయన కొడుకు కేటీఆర్‌ల ఉద్యోగాలు ఊడగొడితేనే మీకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడే మాట ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారమే ఇవాళ ఉద్యోగ నియామకాలు చేపట్టామని కొత్త అధ్యాపకుల హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రి ప్రకటించారు. తెలంగాణ పిల్లలు, మన పిల్లలు.. మన తమ్ముళ్లు,. మన చెల్లెళ్లు కాదా? పేదోళ్ల ఇళ్లల్లో సంతోషం ఉండొద్దా? మీ కుటుంబం బాగుంటె అంతా బాగున్నట్లా? మీకు మీ స్వార్థం తప్ప పేదలు అవసరం లేదా ? అని కేసీఆర్‌పై మండిపడ్డారు. తాము మాత్రం కేసీఆర్ మాదిరి కాదని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచే తెలంగాణ బిడ్డల అభ్యున్నతి, రాష్ట్ర ప్రగతి కోసం పది నెలల్లో ఒక్క రోజు, ఒక్క గంట కూడా వృధా చేయకుండా పని చేస్తున్నామని చెప్పారు.వచ్చే ఒలింపిక్స్‌లో తెలంగాణ బిడ్డలు బంగారు పతకాలను సాధించాలనేదది తన లక్ష్యమని అందుకే గచ్చిబౌలిలో 70 ఎకరాల్లో క్రీడా యూనివర్సిటీని ప్రారంభించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేవలం 4 కోట్ల జనాభా ఉన్న దక్షిణ కొరియా ఒలింపిక్స్‌లో పతకాల పంటను సాధించిందని, 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఎన్ని పతకాలు రావాలో ఆలోచించాలని కోరారు. రాష్ట్రంలో ఏర్పాటుకానున్న క్రీడా యూనివర్సిటీ దేశానికే తలమానికం కానుందని సీఎం చెప్పారు. భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులేనని, భావి నిర్మాతలను తీర్చిదిద్దాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నన్ను చంపాలని చూశారనే ప్రచారం జరిగింది

కోసం రూ. 3 లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు, రహదారుల నిర్మాణాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నాయన్నారు. ఒక్క రైల్వే రంగంలోనే ఏపీలో రూ.70 వేల కోట్లు ఖర్చు పెట్టబోతున్నారని తెలిపారు. ఉత్తర భారతదేశంలో అహ్మదాబాద్ టూ ముంబాయ్ బుల్లెట్ ట్రెన్ రాబోతోందని, దక్షిణ భారతదేశంలో పెడితే చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, అమరావతిని కలుపుతూ బుల్లెట్ ట్రెన్ వస్తే 4 కోట్ల మందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.గ్రామీణ రహదారుల కోసం కూడా రూ. 62,500 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారన్నారు. 3 కోట్ల మందికి ప్రధాని ఆవాస్ యోజన కింద ఇళ్లు కట్టిస్తున్నారని వెల్లడించారు. కుసుమ్ కింద రైతులకు నేరుగా సోలార్ ఎనర్జీ ఇవ్వడంతో పాటు ఇళ్లకూ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి మంచి కార్యక్రమాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఎన్డీయే కూటమిలో చేరింది రాష్ట్ర అవసరాలతో పాటు దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకే అన్నారు. ఇందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. 24 గంటలూ ప్రజలకు ఏం చేయాలనేదే ప్రధాని ఆలోచిస్తుంటారని కితాబునిచ్చారు.మెరుగైన అధునాతన టెక్నాలజీని కేంద్రం వినియోగిస్తోందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా అందరి ప్రొఫైల్స్ రికార్డు మెయింటైన్ చేస్తే దేశవ్యాప్తంగా అందరి ఆరోగ్యాలపై ఒక స్పష్టత వస్తుందన్నారు. ఎక్కడ, ఎవరు ఏ వ్యాధితో ఎక్కువ ఉన్నారో తెలుసుకోవచ్చునని తెలిపారు. అలాగే అపార్ ద్వారా ఒకటో తరగతి పిల్లాడు కాలేజీ నుంచి బయటకు వచ్చే నాటికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయని, ఏం స్కిల్స్ ఇవ్వాలనే దానిపై స్పష్టత వస్తుందన్నారు. గెలుపునకు విశ్లేషణ చేయాలని వ్యాఖ్యానించారు. రెండు రాష్ట్రాల్లో బీజేపీ బలం పెరిగిందంటే వారి కార్యక్రమాలకు ప్రజామోదం ఉన్నట్లేనని తెలిపారు.ఒకప్పుడు ప్రింట్ మీడియానే ఉండేదని, ఆ తర్వాత ఎలక్ట్రానిక్ మీడియా... ఆపై సోషల్ మీడియా వచ్చిందన్నారు. ఇప్పుడు అందరూ రాసేవాళ్లేనని, రాజకీయ పార్టీలు వందల ఛానల్స్ పెట్టేస్తున్నాయని... ఒక వార్త నిజమా? కాదా? అని తెలుసుకునే లోపే విషయాలు బయటకు వస్తున్నాయన్నారు.విజయవాడలో వరదలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు చెప్పారు. 10 రోజులు బురదలోనే ఉన్నామన్నారు. తాము ప్రజల కోసం పని చేశామన్నారు. అసలు ప్రతిపక్షం ఎక్కడైనా కనిపించిందా? అని నిలదీశారు. బుడమేరుకు గండ్లు పెట్టి వరద తెచ్చారని, ప్రకాశం బ్యారేజ్‌కు బోట్లు పంపి ధ్వంసం చేయాలని చూశారని ఆరోపించారు. సిగ్గులేకుండా ఇప్పుడు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విపత్తుల్లో కొంత ఖర్చు ఎక్కువ అవుతుందని, అదే పట్టుకుని వేలాడుతున్నారని మండిపడ్డారు. చేతనైతే సాయం చేయాలి కానీ ఇలా బురద జల్లుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని ప్రజలు నేతలుగా గుర్తించరన్నారు. రూ. 450 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధి వచ్చాయని, ఇదో చరిత్ర అన్నారు. తన రాజకీయ చరిత్రలో ఇంత పెద్ద మొత్తం రావడం ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రతి ఒక్కరూ తోచిన సాయం చేశారని పేర్కొన్నారు.తిరుమల బ్రహ్మోత్సవాలు, బెజవాడ దుర్గమ్మ ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని... గడిచిన ఐదేళ్లలో ఇలా జరిగాయా? అని ప్రశ్నించారు. అవతలి వాళ్లు కల్తీ మనుషులని మండిపడ్డారు. గుజరాత్‌లో బీజేపీ వరుసగా గెలుస్తూ వస్తోందని పేర్కొన్నారు. తానూ 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా అభివృద్ధి చేశానని, ఏపీకి సంబంధించి రైల్వే జోన్ మాత్రమే కాకుండా 90 వరకూ రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. నమో భారత్ ప్రవేశపెడితే విశాఖ-విజయవాడ, విజయవాడ-తిరుపతి రైళ్లు నడపొచ్చునన్నారు. రహదారులకు సంబంధించి నితిన్ గడ్కరీతో చర్చించామని, ఇప్పటికే రాష్ట్రంలో రూ. 55 వేల కోట్ల విలువ చేసే పనులను రెండేళ్లలో పూర్తిచేస్తామని చెప్పారని తెలిపారు. శాఖలో భోగాపురం, మూలపాడు, కుప్పం నుంచి బెంగళూరుకు రహదారులు, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుపై రిపోర్టులు ఇచ్చామన్నారు. అభివృద్ధి పనులు, నిధుల గురించి కేంద్ర మంత్రులతో మాట్లాడినట్లు చెప్పారు. మళ్లీ ఈ నెల చివరి వారం లేదా వచ్చే నెల మొదటి వారం మరోసారి కేంద్ర మంత్రులను కలవనున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని ఢిల్లీ పర్యటనలో స్పష్టంగా చెప్పానన్నారు. కొందరి వల్ల ఇబ్బందులు వచ్చాయని, వాటిని ఎలా అధిగమించాలో చర్చించాల్సి ఉందన్నారు.

వైసీపీకి ఐదేళ్లు అధికారం ఇస్తే ఒక్క ప్రాజెక్టు ప్రారంభించలేదని విమర్శించారు. విశాఖలో జోన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని అడిగితే నోరు మెదపకపోవడం దురదృష్టకరమన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తున్నామన్నారు. వాజ్‌పేయి హయాంలో డబ్బులు ఇప్పించి ఈక్విటీతో ముందుకు వెళ్లినట్లు చెప్పారు. ఇటీవల రూ. 1650 కోట్లలో రూ. 500 కోట్లు ఇచ్చారని తెలిపారు. స్టీల్ ప్లాంట్ కోసం సర్వ శక్తులొడ్డి పొందుతున్నట్లు చెప్పారు.

తీర ప్రాంతంలో 20 వేల ఎకరాల సాల్ట్ ల్యాండ్స్ ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించిందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ వ్యాల్యూలో 50 శాతం ఇవ్వాలని చెప్పారని, ఉచితంగా ఇవ్వాలని అడిగితే ఆలోచిస్తామన్నారని చెప్పారు. బీపీసీఎల్ రిఫైనరీని మూలపాడు, భావనపాడు, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను పరిశీలించి ఏర్పాటు చేయాలని ఛైర్మన్‌ను కోరుతామని తెలిపారు. రాయితీలు కూడా ఇవ్వాలని అమిత్ షాను కోరినట్లు చెప్పారు. గ్రేహౌండ్ శిక్షణా కేంద్రానికీ సాయాన్ని కోరినట్లు చెప్పారు.

ఏపీకి ఆక్సిజన్ అందించాలని కేంద్ర పెద్దలను కోరినట్లు చెప్పారు. గత పాలకులు రూ. 10.50 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆరోపించారు. ఆదాయ వనరులను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. గాడి తప్పిన పాలనను తాము సరి చేస్తున్నామన్నారు. ఇళ్ల మీద దాడి చేసినా, ఆఫీసుల మీద దాడులు చేసినా కేసులు పెట్టకూడదా? రాష్ట్రానికి వీరే అరిష్టమని మండిపడ్డారు. అసభ్యతకు మారుపేరుగా వైసీపీ తయారైందని విమర్శించారు.

నేరాలు ఘోరాలు చేయడం, బూతులు మాట్లాడటం వైసీపీ పేటెంట్ హక్కుగా మారిందని ఎద్దేవా చేశారు. విమర్శలు ప్రజాహితం కోసం ఉండాలి కానీ, కొందరు ఎందుకు విమర్శిస్తారో కూడా తెలియదన్నారు. ఏది మాట్లాడినా ప్రజలు ఆమోదిస్తారనే అహంభావంతో ఉన్నారన్నారు. వారికి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. ఏ విషయంలోనైనా హద్దులు ఉంటాయని, కానీ సామాజిక మాధ్యమాల్లో అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రాంతీయ పార్టీలకు టీడీపీ తల్లి లాంటిదన్నారు. నాడు నేషనల్ ఫ్రంట్ పెట్టి ఎన్టీఆర్ 35 పార్టీలను తీసుకొచ్చి సభలు పెట్టారని గుర్తు చేశారు.

# లక్ష కోట్లు మింగేందుకే మూసీ సుందరీకరణ:కెటిఆర్

**హైదరాబాద్:** మూసీ సుందరీకరణ పేరుతో లక్ష కోట్లను మింగేందుకే రేవంత్ ప్రభుత్వం ఆరాటపడుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలకే దిక్కు లేదంటే లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళనకు ఖర్చు చేస్తారంట అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కెటిఆర్ సమక్షంలో బుధవారం గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే కమీషన్లు రావు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చనే ధీమాతో ప్రభుత్వం ఆఘమేఘాల మీద పని చేస్తోందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చుననే ధీమాతో చేస్తున్నారని ఆరోపించారు.మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటదని కెటిఆర్ అన్నారు. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట, ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట అని అన్నారు. ప్రజలకు ఏం ఇదేం ఖర్మ, ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలి తప్ప కలెక్టర్లు ఏం చేస్తారని అన్నారు. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలని కేటీఆర్ పార్టీ నాయకులకు సూచించారు. కెసిఆర్ జాబ్ పొగొట్టండి, మీకు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ విమర్శించారు. మహిళలకు రూ.2500 ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు కోటి 60 లక్షల మంది మహిళలు రూ.2500ల కోసం వేచి చూస్తున్నారని అన్నారు.వృద్ధులకు రూ.4 వేలు, ఇంట్లో ఇద్దరికీ పింఛన్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదని అన్నారు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదని లబ్దిదారులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేదని అన్నారు. కళ్యాణలక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీ కనీసం గుర్తుకు కూడా లేదని, తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ ఘాటుగా విమర్శించారు.

అశోక్ నగర్‌లోని యువత ఒక సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు అందించినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు తెలిపేందుకు ఎదురుచూస్తున్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు.అలాగే యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇచ్చినందుకు, టీఎస్‌పీఎస్సీని పునరుద్ధరించినందుకు ధన్యవాదాలు చెప్పేందుకు ఎదురుచూస్తున్నారని తెలిపారు. గ్యారంటీలను నెరవేర్చిన మిమ్మల్ని యువతను కలిసేందుకు హైదరాబాద్‌కు సాదరంగా స్వాగతం పలుకుతున్నామని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీకి సంబంధించిన ట్వీట్‌ను ఇందులో ప్రస్తావించారు.%గత ఏడాది హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీ.. అశోక్‌నగర్‌కు వెళ్లి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులను కలిశారు. అనంతరం ఆయన ట్విట్టర్ వేదికగా అప్పటి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హైదరాబాద్ పర్యటనతో తనకు అర్థమైందని చెప్పారు. అందుకే తెలంగాణలో ప్రజా పాలన అధికారంలోకి రాగానే ముందుగా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారు. అలాగే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని.. యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీని పునరుద్ధరిస్తామని.. యువ వికాసం కింద ఫీజులు, కోచింగ్ ఫీజు చెల్లింపుల కోసం 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని ప్రకటించారు. రాహుల్ గాంధీ మోసపూరిత మాటలను నమ్మిన యువత కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసింది. దీనిపై ఇప్పటికే యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వివరాలను కెటిఆర్ తన ట్విట్ లో పొందుపరిచారు.తన చెల్లెలు కవితను కక్షగట్టి తీహార్ జైల్లో పెట్టారని, అయినప్పటికీ తాము భయపడకుండా పోరాటం చేస్తూనే ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత మహ్మద్ అల్లావుద్దీన్, పలువురు తెలంగాణ నేతలు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను భయాందోళనకు గురి చేస్తోందన్నారు. రాష్ట్రంలో దసరా పండుగ చేసుకునే వీలులేకుండా భయానక వాతావరణం సృష్టించారని ఆరోపించారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వచ్చి ఉండేవన్నారు. ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుకోకుండా డీజేను బంద్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, కానీ రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఒక్క మహిళకూ రూ. 2,500 రాలేదన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట లక్ష కోట్ల రూపాయలను కాజేయాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు

# రతన్ టాటా కన్నుమూత

కోసం విరాళంగా అందజేశారు.2008లో రతన్ టాటాను భారత ప్రభుత్వం దేశం రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఆయన మరణవార్త తెలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సహ పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేశారు.దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా (86) మరణ వార్త యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం అర్ధరాత్రి ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా మరణం పట్ల పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా..దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా (86) మరణ వార్త యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం అర్ధరాత్రి ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా మరణం పట్ల పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులోనే బాధ్యతలు స్వీకరించిన రతన్ టాటా.. తన అత్యున్నత మేథో సంపదతో టాటా గ్రూప్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు. అయితే రతన్ టాటా ఆ జన్మాంతం బ్రహ్మచారిగానే మిగిలిపోయారు. అసలు ఆయన పెళ్లి ఎందుకు చేసుకోలేదు? అనే విషయం చాలా మందికి తెలియదు.అవును.. టాటా గ్రూప్ మాజీ ఛైర్మన్ రతన్ టాటాకు వివాహం కాలేదు. అయితే ఆయన నాలుగు సార్లు లవ్ ఫెయిల్ అయినట్లు ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. రతన్ టాటా తన ప్రేమ జీవితం గురించి మాట్లాడుతూ.. తన జీవితంలో ఒక్కసారి కాదు నాలుగు సార్లు ప్రేమ తలుపు తట్టిందని, అయితే క్లిష్ట పరిస్థితుల కారణంగా తమ బంధం పెళ్లి వరకు రాలేదని చెప్పాడు. దీని తర్వాత ఆయన మళ్లీ పెళ్లి గురించి ఆలోచించలేదట. తన జీవితం మొత్తం దేశంలో టాటా గ్రూప్ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించడంపై పూర్తిగా దృష్టి పెట్టినట్లు వివరించారు.రతన్ టాటా 1937 డిసెంబర్ 28న సూరత్‌లో జన్మించారు. వ్యక్తిత్వంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించారు. టాటా గ్రూప్ ఆఫ్ బిజినెస్‌లను సక్సెస్‌ఫుల్‌గా నడిపించాడు. అందుకే టాటా నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందారు. కానీ వ్యాపారంలో విజయవంతమైన పారిశ్రామికవేత్తలలో ఒకరుగా పేరు తెచ్చుకున్న రతన్ టాటా ప్రేమలో విఫలమయ్యారు. తన ప్రేమలు విఫలం అవ్వడానికి గల కారణాలను ఓ ఇంటర్వ్యూలో చెబుతూ.. తాము ప్రేమలో ఉన్నా, వివాహం చేసుకోకూడదనే నిర్ణయం నాకు సరైనదిగా అనిపించింది. ఆమె నా జీవితంలో ఉంటే పరిస్థితి మరింత క్లిష్టంగా ఉండేదని చెప్పాడు. 'మీరెప్పుడైనా నాకు క్రష్ ఉందా అని ప్రశ్నిస్తే.. నేను పెళ్లి గురించి నాలుగు సార్లు సీరియస్‌గా ఆలోచించానని చెబుతాను. అయితే ప్రతిసారీ ఏదో ఒక రకమైన భయంతో నేను వెనక్కి తగ్గానని కూడా చెబుతాను. తన ప్రేమ రోజుల గురించి టాటా మాట్లాడుతూ.. 'నేను అమెరికాలో పని చేస్తున్నప్పుడు, నా ప్రేమ గురించి చాలా తీవ్రంగా ఉండేవాడిని. ఇండియాకితిరిగి వచ్చిన తర్వాత మేము వివాహం చేసుకోలేకపోయాం' అని చెప్పారు.అందంగా ఉన్నావన్నాడు.. భర్తపిల్లలను వదిలి లండన్ నుంచి హైదరాబాద్‌కురతన్ టాటా జిజీని ప్రేమించాడు. కానీ ఆమె ఇండియాకి రావడానికి ఇష్టపడలేదు. అదే సమయంలో ఇండో-చైనా యుద్ధం కూడా మొదలైంది. చివరకు ఆమె అమెరికాలో మరొకరిని పెళ్లాడింది. దీని తర్వాత రతన్ టాటా తన పూర్తి దృష్టిని టాటా గ్రూపుపై కేంద్రీకరించాడు. గ్రూప్ కంపెనీలను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేశాడు. ఇంటి వంటగదిలో ఉపయోగించే ఉప్పు నుంచి ఆకాశంలో విమాన ప్రయాణం వరకు టాటా గ్రూప్ కంపెనీలు తమ ప్రత్యేక ఉనికిని చాటుకున్నాయి. పెళ్లి చేసుకోనప్పటికీ.. రతన్ టాటా చాలా సంతోషకరమైన జీవితాన్ని గడిపారు. అతను తన అభిరుచిలను పూర్తిగా ఫాలో అయ్యేవారు. ఇందులో కార్ల నుంచి పియానో వాయించడం వరకు అన్నీ ఉన్నాయి. ఈ జాబితాలో ఫ్లైయింగ్ కూడా ఉంది. టాటా సన్స్ నుంచి 2012లో 75 యేళ్ల వయసులో రిటైర్‌మెంట్ తీసుకున్న తర్వాత తన మిగిలిన జీవితం తన అభిరుచి (%జూఖం-ంఅశీఅ%)లను కొనసాగించాలనుకుంటున్నట్లు ఓ సందర్భంలో చెప్పారు.

## 2028 వరకూ ఉచిత బియ్యం

పండగల సీజన్‌లో నరేంద్రమోడీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహార ధాన్యాలను అందించేందుకు ఉద్దేశించిన పీఎం కల్యాణ్ అన్నయోజన (పీఎంజీకెఎవై)ను మరో నాలుగేళ్లు పొడిగిస్తున్నామని , ఇందువల్ల ప్రభుత్వానికి రూ.17,052 కోట్ల ఖర్చు అవుతుందని తెలియజేసింది. ఈ మొత్తం కేంద్రమే భరిస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం నాడు మీడియాకు వెల్లడించారు. ఫోర్టిఫైడ్ రైస్ నాణ్యతను పరీక్షించేందుకు 27 ఎన్ఏబీఎల్ ల్యాబ్స్‌ను వినియోగిస్తామని , విటమిన్ మినరల్ ప్రీమిక్స్ టెస్టింగ్ కోసం 11 ఎన్ఏబీఎల్ ల్యాబ్‌లు అందుబాటు లోకి తెస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన సప్లై చైన్ డెవలప్‌మెంట్ కోసం రూ. 11,000 కోట్లు ఇన్వెస్ట్ చేస్తామని మంత్రి తెలిపారు.

ఇదిలా ఉండగా గుజరాత్ లోని లోథాల్‌లో నేషనల్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధికి కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు చెప్పారు. ఇందువల్ల 22 వేల ఉద్యోగాల సృష్టి జరుగుతుందన్నారు. వివిధ దశల్లో ఈ ఎన్ఎం హెచ్‌సీని అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో 2280 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి సైతం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు అశ్విని వైష్ణవ్ తెలిపారు. దీనికి రూ. 4406 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. ఎన్ఎంహెచ్‌సి ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి నిర్ణయించారు. దీనివల్ల ప్రత్యక్షంగా 15000, పరోక్షంగా 7000 ఉద్యోగాలు లభిస్తాయి. లైట్‌హౌస్ మ్యూజియం నిర్మాణానికి కూడా ఆమోదించారు. దీని మొదటి దశ నిర్మాణం 2025 నాటికి పూర్తవుతుంది.

## కశ్మీరుకు రాష్ట్ర హెూదా కోసం తొలి క్యాబినెట్‌లో తీర్మానం

పునరుద్ధరించాలని డిమాండు చేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించనున్నట్లు విలేకరులతో మాట్లాడుతూ ఆయన తెలిపారు. అనంతరం ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళు తుందని ఆయన చెప్పారు.ఢిల్లీ తరహాలో కాకుండా జమ్మూ కశ్మీరులో ప్రభుత్వం సజావుగా సాగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తమకు, ఢిల్లీకి తేడా ఉందని, ఢిల్లీ ఎన్నడూ రాష్ట్రం కాదని ఓమర్ చెప్పారు. ఢిల్లీకి రాష్ట్ర ప్రతిపత్తిని కల్పిస్తామని ఎవరూ చెప్పలేదని ఆయన అన్నారు. 2019 ముందు వరకు జమ్మూ కశ్మీరు రాష్ట్రంగా ఉండేదని, రాష్ట్ర హెూదాను కల్పిస్తామని ప్రధాని, హెూం మంత్రి, కేంద్ర మంత్రులు వాగ్దానం చేశారని ఆయన చెప్పారు. జమ్మూ కశ్మీరులో నియోజకవర్గాల పునర్విభజన, శాసనసభ ఎన్నికలు, రాష్ట్ర ప్రతిపత్తిని కల్పిస్తామని వారు వాగ్దానం చేశారని ఓమర్ తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగిందని, ఇప్పుడు ఎన్నికలు కూడా జరిగాయని, ఇక మిగిలింది రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించడమేనని ఆయన తెలిపారు.జమ్మూ కశ్మీరు ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య సమన్వయం ఎంతమేరకు ముఖ్యమని ప్రశ్నించగా కేంద్రంతో ఘర్షణ వల్ల సాధించేది ఏమీ లేదని ఓమర్ వ్యాఖ్యానించారు. బిజెపి రాజకీయాలను తాము ఆమోదిస్తామని తన ఉద్దేశం కాదని, బిజెపి పట్ల తమ వ్యతిరేకత కొనసాగుతుందని, అయితే కేంద్రాన్ని వ్యతిరేకించడం అన్నది తప్పనిసరి కాదని ఆయన వివరించారు. కేంద్రంతో సత్సంబంధాలు ఉండడం వల్ల జమ్మూ కశ్మీరుకు, ఇక్కడి ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించేందుకు గురువారం శాసనసభా పక్ష సమావేశాన్ని ఎన్‌సి ఏర్పాటు చేస్తుందని ఆయన తెఇపారు.ఆ తర్వాత భాగస్వామ్య పక్షాలతో సమావేశమై కూటమి నాయకుడిని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం రాజ్‌భవన్‌కు వెళ్లి ప్రభుత్వ ఏర్పాటుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతూ లేఖ ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. మరికొన్ని రోజుల్లో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సంకీర్ణ ప్రభుత్వంలో పిడిపి కూడా భాగసామి అవుతుందా అన్న ప్రశ్నకు ప్రస్తుతానికి అటువంటి చర్చలేవీ లేవని ఓమర్ స్పష్టం చేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలను లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేయడాన్ని గురించి ప్రశ్నించగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలను కలిపినా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు.

## రాహుల్ పౌరసత్వంపై సుబ్రహ్మణ్య స్వామి కేసు

%న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పౌరసత్వం అంశంపై అలహాబాద్ హైకోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న పిటిషన్ కాపీ దాఖలుకు బిజెపి నేత సుబ్రహ్మణ్య స్వామికి ఢిల్లీ హైకోర్టు బుధవారం వ్యవధి మంజూరు చేసింది. తాను పిటిషన్ నకలు పొందానని, ఈ విషయంలో అభ్యర్థనలు తన పిటిషన్ వాదనలకు భిన్నమైనవని స్వామి హైకోర్టుకు తెలియజేశారు. తమ గత ఉత్తర్వును పాటిస్తూ ఎలక్ట్రానిక్ రీతిలో డాక్యుమెంట్లు దాఖలు చేయవలసింని పిటిషనర్‌ను ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్, న్యాయమూర్తి తుషార్ రావ్ గెదెలాతో కూడిన ధర్మాసనం కోరి, తదుపరి విచారణకు ఆయన పిటిషన్‌ను నవంబర్ 6కు పోస్ట్ చేసింది.రాహుల్ గాంధీ భారత పౌరసత్వంరద్దు చేయాలని కోరుతూ తాను సమర్పించిన లేఖపై నిర్ణయం తీసుకోవలసిందిగా కేంద్ర హెూమ్ మంత్రిత్వశాఖ (ఎంహెచ్ఎ)కు ఆదేశాలు జారీ చేయాలన్న స్వామి పిటిషన్‌ను బెంచ్ విచారిస్తున్నది. లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తాను దాఖలు చేసిన లేఖపై స్టాటస్ నివేదికను సమర్పించవలసిందిగా ఎంహెచ్ఎను ఆదేశించాలని స్వామి తన పిటిషన్‌లో కోరారు. అలహాబాద్ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న వ్యవహారానికి తన కేసుతో సంబంధం లేదని, ఆ వాదనలు పూర్తిగా భిన్నమైనవని ఆదిలో స్వామి బెంచ్‌కు విన్నవించారు. 'ఓకె, మేము చూస్తాం' అని బెంచ్ చెప్పింది.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
గురువారం 10 అక్టోబర్ 2024

## తండాలో ఇద్దరికీ టీచర్ కొలువులు





**మద్దూరు ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**మద్దూరు మండలం దోరేపల్లి గ్రామం తండా పరిధిలో పోర్లకుంట తండాకు చెందిన వీరేష్, రాజు నాయక్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డి.ఎస్.సి ఫలితాల్లో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారు. వీరేష్ స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం, రాజు నాయక్ స్కూల్ అసిస్టెంట్ గణిత శాస్త్రం విభాగాలలో ఎంపికైనట్లు తెలిపారు. ఒకే తాండలో రెండు ఉద్యోగాలు రావడంతో తాండవాసులు అభినందనలు తెలిపారు.

## ప్రేమికుడి వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్య



**బెల్లంపల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :** బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామానికి చెందిన జక్కం అంజలి (18) ప్రేమికుడి వేధింపులు తాళలేక ఆత్మహత్య కు పాల్పడినట్లు తాళ్ల గురిజాల ఎస్ఐ రమేష్ తెలిపారు. గత ఏడేళ్ల క్రితం నుంచి చిన్న గుడిపేట గ్రామానికి చెందిన యాటకల రాజు, అంజలి ప్రేమించుకుంటున్నారు. గత మూడు నెలల నుంచి ఐదు లక్షలు కట్నం కావాలని, అనుమానంతో వేధిస్తున్నాడు. ఈ క్రమంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎస్.జి.టి టీచర్ గా ఉద్యోగుల సాధించిన పల్లెగడ్డవాసి



**మద్దూరు ( మన వెలుగు ) అక్టోబర్ 09** :వీటమోని బసంత్ తండ్రి పుల్లప్ప గ్రామం పల్లె గడ్డ మద్దూరు మండలం డీఎస్సి 2024 లో 74.30 మార్కులు 85వ ర్యాంకు సాధించి ఎస్.జి.టి టీచర్ గా ఉద్యోగం పొందినారు. సామాన్య వ్యవసాయ కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి పల్లె గడ్డ గ్రామానికి వన్నె తెచ్చారు. అలాగే బసంత్ గ్రూప్ వన్ ప్రిలిమినరీలో అర్హత సాధించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గంలోని హాలియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం హాలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.తమ గురు వులతో ఆత్మీయతను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి,ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి,నారాయణ రెడ్డి, రామకృష్ణారెడ్డి,సత్యనారా యణరెడ్డి, రమణారెడ్డి,మహమ్మద్ అలీ, చంద్రయ్య పూర్వ విద్యార్థులు ఆర్ వెంకటేశ్వర్లు, వెంకటేష్, పెద్దయ్య, రాంరెడ్డి, శివారెడ్డి,శేఖర్, శ్రీను,విజయ్ శ్రీదేవి, రఫియా, అరుణ, షాకిర,వాజిద, రేణుక ,మంగమ్మ,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ప్యాకెట్ లోడ్ తో వెళుతున్న వ్యాన్ బోల్తా



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**మల్యాల మండలం కొండగట్టు శివారులో ఆయిల్ ప్యాకెట్ లోడ్ తో వెళుతున్న వ్యాన్ బుధవారం బోల్తా పడింది. ఆయిల్ ప్యాకెట్ లోడ్ తో వెళుతున్న వ్యాన్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది.దీనితో వ్యాన్ బోల్తా పడింది. వ్యాన్ క్యాబిన్లో చిక్కుకున్న డ్రైవర్ ను గ్యాస్ కట్టర్ సాయంతో డోర్ తొలగించి బయటకు తీశారుపోలీసులు. డ్రైవర్ కాలుకు తీవ్రగాయాలు కాగా 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.నిజామాబాద్ నుండి మంచిర్యాలకు వెళ్తుండగా కొండగట్టు శివారులో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది.

# యువతకు, ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం



### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :** శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 న జరుగే పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ మరియు షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన మూడు ఫోటోలు మరియు తక్కువ నిడివి మూడు నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఈనెల 20న సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో అందజేయా లన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను ,షార్ట్ ఫిలింను సిడిలో లేదా పెన్ డ్రైవ్ లో మీ యెక్క పూర్తి వివరాలతో అందజేయాలని, జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను స్టేట్ కాంపిటేషన్ గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందనిని జిల్లా ఎస్పీ తెలిపారు.

# బాలగోపాల్ ఆశయాలను కొనసాగిస్తాం

### -పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు



మద్దూరు ( మన వెలుగు ) అక్టోబర్ 09 :హక్కులనేత బాలగోపాల్ ఆశయాలను కొనసాగిస్తామని పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు కృష్ణా ముదిరాజ్ అన్నారు. మానవ హక్కుల వేదిక వ్యవస్థాప కులు డాక్టర్ బాలగోపాల్ 15 వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నగారిన వర్గాలకు పీడిత ప్రజల కొరకు ఆయన చేసిన సేవలను ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.వివిధ ప్రజాల కు అండగా నిలిచి వారి తరఫున అనేక పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి బాలగోపాల్ అని అన్నారు ఆయన లేని లోటు సమాజా నికి స్పష్టంగా కనిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ బహుజన సమితి అధ్యక్షులు ఆలూరి చెన్నయ్య, రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు శివన్న , పాలమూ రు లేబర్ సంఘం అధ్యక్షులు గడ్డమీది గోపాల్, బండారి చెన్నయ్య, బి వెంకటేశ్వర్లు, అనుప జంగన్న, వంట కార్మికుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు,ఎల్ పెంట య్య, కళాకారుల సంఘం బాలచందర్, పద్మ నరేష్, బషీర్, భారత్ ట్రావెల్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ నాయకులు సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన మరియు రిజర్వేషన్లు చేసే వరకు ఈ పోరాటం ఆగదు





### - బీసీ జెఎసి చైర్మన్ న్యాయవాది పుప్పాల లింబాద్రి

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :** కోరుట్ల నియోజకవర్గ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కులగనన వెంటనే చేపట్టాలని మరియు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మెట్పల్లి పాత బస్టాండ్ దగ్గర సత్యాగ్రహ దీక్షలు దాదాపు 50 మంది నాయకులు దీక్ష చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టి బీసీలను ఆదుకోవాలని మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో కులగనన చేపట్టి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం మేరకు స్థానిక సంస్థల్లో డీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు స్వతంత్రం వచ్చినప్పటి నుండి బీసీ కులద రణ ఇప్పటిదాకా చేయలేదని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో బీసీ కులగనన చేస్తామని చెప్పి ఇప్పటిదాకా కులగననా చేయకపోవడం విచారకరమని 60 శాతం ఉన్న జనాభా బీసీలకు కేవలం విద్యా ఉద్యోగ రంగాల్లో 20% పైన కల్పించడం ఇతరకరమని అగ్రవర్ణాలు కేవలం 10 శాతం ఉంటే వారికి కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ కింద 10% రిజర్వేషన్లు కల్పించడం వల్ల బీసీలు అనేక రకాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సులజనన్న చేయాలని స్థానిక సంస్థల్లో డీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లేనియెడల దేశ రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా బీసీ జేఏసి ఏర్పాటు చేసి ఉద్యమాలు చేస్తామని తెలిపారు సత్య గ్రహ దీక్షను మాజీ జెడ్పిటిసిలు కొక్కు పురుషోత్తం భారతి మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సు ప్రారంభించారు. తెలం గాణ బీసీ రాష్ట్ర జనసభ అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపి అనంతరం మాట్లాడు తూ కోరుట్ల నియోజకవర్గ బీసీ జేఏసీ సత్య గ్రహ దీక్ష చేయడం చాలా సంతోషమని బీసీలకు కులగనన చేసి స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించే వరకు రాష్ట్ర మంతా బిసి జేఏసీలు ఏర్పాటు చేసి ఉద్యమాలు చేస్తా మని తెలిపారు ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ తోగిటి అంజయ్య నాయకులు బొడ్ల రమేష్ రాజేందర్ రాజారెడ్డి నల్ల వెంకటేశ్వర్లు శంకర్ విశ్వనాథం ప్రసాద్ న్యాయవా దులు రాంబాబు గంగాధర్ నవీన్ రాములు హనుమాన్లు రఫీ అజీమ్ అశోక్ యాదవ్ రమేష్ గట్టయ్య సత్యనా రాయణ రవీందర్ సుగుణాకర్ రావు మాజీ సర్పంచులు ఆకుల శ్రీనివాస్ నాగరాజు రాజారెడ్డి మాజీ ఎంపిటిసిలు జగన్ లింగారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మాజీ చైర్మన్లు యువకులు మేధావులు మహిళలు పాల్గొన్నారు.

# మహా పాదయాత్రకు బయలుదేరిన నాయకుల అరెస్టు





**నారాయణ పేట ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని పోలేపల్లి గ్రామంలో పార్మా కంపెనీకి వ్యతిరేకంగా తలపెట్టిన మహా పాదయాత్రకు వస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ని మరియు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ని పాదయాత్రకు రాకుండా మార్గం మధ్యలో తుంకిమెట్ల దగ్గర అక్రమంగా అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. రైతుల తరపున నిరసన తెలపడానికి వస్తున్న నాయకులను అరెస్టు చేయడం జరిగిందని దీనిపై పట్నం నరేందర్ రెడ్డి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్రంగా విరుచుకపడ్డారు దీనిని ప్రభుత్వ దిక్కుమాలిన చర్యగా భావిస్తున్నాం ఇదేనా ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం ఇదేనా రైతులకు మీరిచ్చే గౌరవం ఇదేనా తెలంగాణలో రైతులకు నిరసన తెలిపే అర్హత కూడా లేదా సిఎం నియోజకవర్గంలో రైతులను మరి పశువుల్లా చూస్తున్నారు అన్నారు. పట్నం,సిఎం సొంత నియోజకవర్గంలో రైతులకు నిరసన తెలిపే అర్హత తెలిపితే ఎందుకు అంత బయం 500 మంది పోలీసులను పెట్టి అడ్డుకుంటున్నారు మన నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి రైతులను కనీసం పాదయాత్ర కూడా చేయకుండా పోలీసులను పెట్టి అడ్డుకుంటున్నారు ఇది ప్రభుత్వ,రేవంత్ రెడ్డి దిక్కుమాలిన చర్యగా అభవర్ణిం చారు. వెంటనే మా నాయకులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఫార్మా కంపెనీ రద్దు చేసే వరకు రైతుల తరపున మా పోరాటం విరమించే ప్రసక్తే లేదు ఇంతకు పదింతలు రైతులు చైతన్యం అయ్యి ఉద్యమించి నీ గద్య దించే వరకు మా పోరాటం ఆపమని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే అన్నారు.

# ఖండాలు దాటిన బతకమ్మ సంబరాలు








## -అమెరికాలో కాన్సాస్ సిటీ తెలంగాణ కల్చరల్ అసోసియేషన ఆధ్వర్యంలో ముగిసిన సంబరాలు

## - ఖండాలు దాటి తెలంగాణ కీర్తిని పెంచిన జిల్లా కళాకారుడు

## రేల రేల ఫేమ్ చాహకటి రవి

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**అమెరికాలోని కాన్సస్ సిటీ తెలంగాణ కల్చరల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన 18 వ వార్షికోత్సవ బతుకమ్మ పండుగ మరియు దసరా పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి.ప్రపంచములో ఏ ప్రాంతంలోనైనా సరే దేవుడిని పూజించాలన్నా ప్రార్థించాలన్నా. పూలతో కొలుస్తారు. కానీ ఆ పూలనే భగవంతుడి రూపంగ అమ్మవారి ప్రతిరూపంగ బతుకమ్మ గా కొలువడమనేది ఒక్క తెలంగాణ సంస్కృతికే సొంతం లీక్ వూడ్ మిడిల్ స్కూల్ ఆడిటోరియంలో దీప కాంతుల వెలుగుల్లో ఆడపడుచులందరు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలూ ఆడుతూ బతుకమ్మ పండుగను సంబరంగా నిర్వహించారు. కన్సాస్ సిటి తెలంగాణ అసోసియెషన్ ఆద్వర్యములో జరిగిన 18 వ వార్షికోత్సవ బతుకమ్మ మరియు దసర వేడుకలు అంబరాన్ని తాకాయి. గునుగు పూల సోయగాలు. తంగేడు పూల రెపరెపలు ఉప్పుపూ ల పులకరింతలు.. మందార మకరందాలు బంతి సింగా రాలతో ముస్తాబై బతుకమ్మగా పూదొంతరల శిఖరాగ్రాన తయారు చేసిన 12 అడుగుల బతుకమ్మ మరియు అమ్మవారు విగ్రహం మధ్య కాకతీయ కాళా తోరణం కింద కొలువుదీరిన గౌరమ్మ, మధ్యాహ్నం 4:00 గంటలకు ఫణి కుమార్ పూజారి జరిపించిన గౌరీ పూజతో కార్యక్రమం ప్రారంభమయింది, జమ్మి ఆకు తో పూజ జరిపించటం ఆపై అదిలాబాద్ జిల్లా కళాకారుడు రేలా రేలా ఫేమ్ రవి వినాయక స్తోత్రమ్ ఆలపించగా,ఆపై తెలంగాణ గీతము తో జయ జయహే ఆలపించిన తరువాత బతుకమ్మ పాట ఆట మొదలు పెట్టడము జరిగింది.రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి గౌరీ దేవిని ఘనంగా పూజించారు. బతుకమ్మ సంబరాలను ఆటాపాటాలతోఅంగరంగ వైభవంగా నిర్వహించారు. రేలా రేలా ఫేం, సుపరిచిత జానపద గాయకులు రవి ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములాయే సందమామ అంటూ ఎన్నెనో జాన పదాల హోరు బతుకమ్మ సంస్కృతి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలంతా కోలాటాలు, సంప్ర దాయ బతుకమ్మ ఆట, పాటలతో సందడి చేశారు. రవి చక్కటి మరపురాని గాన మాధుర్యంతో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఇనుమడింపజేశారు. ఈ ఉత్సవాల్లో పిల్లలు పెద్దలు అంతా అందంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్రృతిని తెలిపేలా బతుకమ్మ సంబరా లను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని మహిళలు తెలిపారు. తమ సంస్కృతి మరియు సంప్రదాయాన్ని మరచిపోలేదని నిరూపించారు. బతుకమ్మను విశ్వవ్యాప్తం చేయడం పైనా పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. రవి చక్కగా పాడటం, ఆడటం మరియు పురుషులను కూడా, స్త్రీలని ప్రోత్స హించడానికి పిలిపించారు. ఈ కార్యక్రమం ముగిసే సరికి శక్తి మరియు అభిరుచితో మహిళలు బతుకమ్మ ఆట పాటలతో కొనసాగించి బాలికల పాల్గొనడం కాకుండా, కోలాటం మరియు డిజె అక్కి డిజె ఈవెంట్లో ప్రత్యేక ఆకర్షణ పూజ అనంతరము భక్తులందరికీ పూజలో కంకణాలను బట్టి జమ్మి ఆకు(బంగారం) మరియు అక్షింతలు ఇతరులకు ఇచ్చి అలై బలై చేసారు . అన్ని కుటుంబాలు జమ్మీని పంచుకోవడం మరియు పెద్దల నుండి అతిధుల నుండి దీనెనను తీసుకున్నారు. సుమారు 500 మంది పైగా ఈ ప్రోగ్రాం కి విచ్చేసి సంబరాలలో బాగస్వామ్యమై ఈ కార్యక్రమన్ని తెలంగాన లొనె బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామా అనుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయమంతం చేసారు. బతుకమ్మ సాగనంపే కార్యక్రమాన్ని ప్రత్యక్ష, సాంప్రదాయ తెలంగాణ డప్పు సంగీత వాయిద్యం తో ఊరేగింపుగా తీసుకెళ్ళి లేక్ లో నిమజ్జనం చేశారు. మృష్టాన్నభోజనా లతో సభ రాత్రి 10 గంటలకు పండుగ ముగిసింది.కాన్సాస్ సిటీ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ బోర్డు సభ్యులు సుధీర్ చాడ, సునీల్ సడిగే, బిందు చీదెళ్ల మరియు ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు శ్రీనాథ్ ప్యారాక, నీలిమ చాడ, శ్యామ్ , అభిషేక్ బోగ, సరళ కొత్త, మరియు 40 మంది వాలంటీర్స్ సమిష్టి కృషి తో ఈ కార్యక్రమం అద్భుథం గా జరిగింది. ముఖ్యము గ పద్మ మరియు రావు దంపతుల తయారు చేసిన 12 అడుగుల బతుకమ్మ, 12 అడుగుల బతుకమ్మ చుట్టూ తొమ్మిది అమ్మవారి రూపాల్లో కొలువుతీరిన విధానం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది, స్టేజి మీద కాకతీయ తోరణం తెలంగాణ కి ప్రతీక గా నిలిచింది. ఆర్గనైజర్లు బతుకమ్మ వర్క్ షాప్, మరియు కోలాటం వర్క్ షాప్ నిర్వహించారు కల్చర్ ని వ్యాప్తి చెందటానికి మరియు భావితరాలకు ఈ కల్చర్ ని అందించటానికి ఆర్గనైజర్లు ఈ పండుగ కి ప్రత్యేకముగా సక్కినాలు మరియు అరిసెలు పిండి పట్టి తయారు చేసి విందు భోజములో వడ్డించారు. ఆర్గనైజర్లు ఆడపడచుల అందరికి పండుగ సందర్భముగా గోరింటాకు పెట్టించటం జరిగినది.కేసిటీసీఏ కార్యవర్గ సభ్యులు రేలా రేలా ఫేమ్ రవి ని ఘనంగా సత్కరించారు రవి చేసిన కళా సేవకి గుర్తుగా మెమెంటో అందచేయటం జరిగినది. ఈ 18వ వార్షికోత్సవ బతుకమ్మ ఉత్సవాన్ని కాన్సస్ చరిత్రలో నే అతిపెద్ద సాంప్రదాయ బతుకమ్మ పండుగగా దిగ్విజ యంగా జరిగినందుకు సభికులకు ధన్యవాదాలు తెలిపారు. మీడియా పార్టనర్స్ కేసిడిఏఎస్ఐ,టి న్యూస్, ఈటీవీ, వీ6 , టివి5, టివి9, మన టీవీ, నమస్తే తెలంగాణ, ఎన్ఆర్ఐ రేడియోకి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# నవరాత్రి భవాని దీక్ష దారుల వికృత చేష్టలు



## -స్పందించిన త్రిశక్తి దేవాలయ అర్చక పురోహితులు విధమౌళి శర్మ

**మెట్ పల్లి / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**ఈ తొమ్మిది రోజులు అత్యంత కఠినమైన నియమాలను అనుసరించి అమ్మవారి ఉపాసన చేయడం కోసం మనందరం భవాని దీక్షను ధరిస్తున్నాం చాలా సంతోషం. కానీ ఈ దీక్ష ధరించే క్రమంలో కొంతమంది మనవాళ్లు కొన్ని వికృత చేష్టలు చేస్తున్నారు. వాటిని ప్రతి దుర్గామాత మండపం దగ్గర చర్చించి వెంటనే ఆపివేయండి.భవాని దీక్ష ధరించే అబ్బాయిలు కళ్ళకు కాటుక పెట్టుకోవడం, కాళ్ళకి పసుపు, పారాణి రాసుకోవడం, కొంతమంది మరీ మితిమీరిపోయి చేతులకు గాజులు, కాళ్లకు పట్టీలు, ముక్కు పుడకలు కూడా ధరిస్తున్నారు ఇది పైత్యానికి పరాకాష్ట అనే చెప్పుకోవాలి.అసలు ఇవన్నీ ధరించాలి అని ఎవరు చెప్పారు. ఇది ఎంతటి మూరత్వము అనే విషయం ఎందుకు అర్థం కావట్లేదు. అమ్మవారు స్త్రీ రూపము, పరమేశ్వరుడు కూడా అమ్మవారిని తనలో ఐక్యం చేసుకున్నాడు తప్ప తాను అమ్మవారిగా తయారవ్వలేదు.భవాని దీక్ష యొక్క సందేశం తొమ్మిది రోజులు అమ్మవారి యొక్క శక్తి ఉపాసన చేయటం తద్వారా జీవితమంతా ప్రతి స్త్రీలోనూ ఆ అమ్మను దర్శించడం అనే మహత్తరమైన సందేశం తప్ప ఇలాంటి వికృత చేష్టలు లేవు అనే విషయాన్ని గ్రహించండి. పిచ్చి పిచ్చి అలంకారాలను ప్రోత్సహించకండి, పురుషులు కాటుక గాజులు పట్టీలు ధరించటం శాస్త్ర విరుద్ధము. అవి స్త్రీ శరీరానికి మాత్రమే అవసరమయ్యే అలంకారాలు, అమ్మవారు ధరించే ప్రతి వస్తువు మరియు చేసుకునే ప్రతి అలంకారము స్త్రీ శరీరానికి అవసరమయ్యేది అంతే తప్ప పురుష శరీరానికి వాటిని ధరింపజేయకూడదు, పురుషు డు ఆ విధంగా అలంకరణ చేసుకోకూడదు, అది పురుష శరీరానికి అనర్ధదాయకము.అది అరిష్ట దాయకము ఇది తెలియక ఎవడో మూరు□డు ప్రారంభించిన ఈ ప్రక్రియ పిచ్చి పరాకాష్టకు చేరినట్టుగా రోజురోజుకీ పెరుగుతుంది. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఇలాంటి వికృత చేష్టలు పెరిగిన విషయం తెలిసిందే. దయచేసి ఇలాంటి పిచ్చి పనులు చేసి అమ్మవారి ఆగ్రహానికి గురికావద్దు. మరీ ముఖ్యంగా అమ్మవారి మంటపాల దగ్గర వికృత నృత్యా లు మరియు అనైతిక చేష్టలతో చాలామంది యువతీ యువకులు తాము చేసే అనైతిక కార్యక్రమాలకు అడ్డాగా అమ్మవారి మండపాలను మార్చుకుంటున్నారు ఇలాంటి చేష్టలు మిమ్మల్ని మాత్రమే కాదు మీ కుటుంబాన్ని కూడా సర్వనాశనం చేస్తాయి అమ్మవారి శక్తితో ఆటలు వద్దు నిష్ట లేని వారు ఈ దీక్షకు దూరంగా ఉండటమే మంచిది. విధమౌళి శర్మ మాట్లాడుతూ.. మండల 41 అర్ధమండల 21 మరియు నవరాత్రులు దీక్షతో బ్రహ్మ ముహూర్తమున స్నానాది కాలు పూర్తి చేసి మానవులలోని మలినాలని రుగ్మతలను పూర్తిగా నశింప చేసే విధంగా ఉదయం సాయంత్రం అమ్మవారిని స్మరిస్తూ ఎలాంటి దూరాలో చనలు మదిలో మెదలకుండా మాల ధరణ చేసి ఒకే రీతి వస్త్రములు ధరించి తనలోని అహంకారాన్ని త్యాజించి ఇతరులకు భక్తి భావన కలిగించడమే దీక్ష యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పును దిక్కరించిన సీఎం రేవంత్ రెడ్డి







## - సీఎం వైఖరికి నిరసనగా నల్ల జెండాలతో ర్యాలీ

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు.. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ ఉపకులాలతో భారీ స్థాయిలో నల్లజెండా నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ నిరసనలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కూడల స్వామి మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును వచ్చిన వెంటనే మొదటగా శాసనసభలో స్వాగతించి దేశంలో మొదట మేమే చేస్తామని రెండు నెలలు గడిచిన కాలయాపన చేస్తూ మాదిగలను భ్రమలో పెట్టి మాలలలో కొంతమంది పలుకుబడి కలిగిన నాయకులకు భయపడి వారితో పెట్టుకుంటే సీఎం సీటు పోతదని భయపడి.. మాదిగ ఉపకులాలకు అన్యాయం చేస్తూ డీఎస్సీ లో ఉద్యోగాలలో విద్య రంగంలో నోటిఫికేషన్లను భర్తీ చేస్తూ మాదిగల నోటికాడి కూడును మాలలకు దోచిపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి.. నిర్లక్ష్యాన్ని విడనాడి ఏ సుప్రీంకోర్టు తీర్పు అయితే ఇచ్చిందో ఆ తీర్పును అందుకున్న ఇతర రాష్ట్రాలైన పంజాబ్ , తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు పరుస్తున్నాయి. ఖబర్దార్ తక్షణమే ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ తీసుకొచ్చి రాష్ట్రంలో అమలు చేయకపోతే నీ కాంగ్రెస్ పార్టీ నీ సీఎం సీటు ను కదిలించే సత్తా ఈ రాష్ట్రంలో కేవలం మందకృష్ణ మాదిగ కి ఉందని హెచ్చరిస్తున్నాం.బుధవారం అక్రమంగా మందకృష్ణ మాదిగ ని అరెస్టు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది పిరికిపంద చర్యగా అభివర్ణిస్తున్నాము. అలాగే ఈ నిరసనలో భాగంగా విజ్ఞప్తి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కి సమర్పించడానికి వెళితే అందుబాటులో లేని కారణంగా కలెక్టర్ కార్యాలయం గేటుకు విజ్ఞప్తి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ నిరసనలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంబ్లె బాలాజీ మాదిగ, బెడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు పసుల రాజు, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చందల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి నవీన్ మాదిగ, ఉపాధ్యక్షులు బరకుంట సుభాష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు దుబ్బాక సుభాష్ మాదిగ, ఇండ్ల ఎల్లన్న మాదిగ, ఆరెపల్లి గణేష్, రోడ్డ సాగర్, దర్శనాల అశోక్, సిరిసిల్ల భూమయ్య, వేణు, శ్రీను ప్రమోద్,వినోద్, రవి, రాజు, అన్నేపగా అశోక్, కారెం రవి, పాలెపు గోపి, సంతోష్, సింగారపు గంగాధర్, కల్లూరి గంగయ్య, ఈశ్వర్ సాయి, సదానందు ఈ నిరసనలో భారీ స్థాయిలో మాదిగ ఉపకులాల జన సమీకరణతో పాల్గొన్నారు.

# పట్నం మహేందర్ రెడ్డి ప్రమాణస్వికారం మహెూత్సవంలో పాల్గొన్న హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసమం డలి చీఫ్ విప్ గా పదవి బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధమ్మని శ్రావణ్ కుమార్, డాక్టర్ అవిజే.జేమ్స్ , సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజ శ్యామల యాగంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 09 :** పోచంపల్లి లో ఆర్కే ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ శ్యామల యాగానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఈ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజ శ్యామల యాగాన్ని నిర్వహించడం చాల సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఎంటర్ప్రైజెస్ ఎండి రాంబాబు, బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సంతోషంగా ఉండేలా చూడు తల్లి



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**దుందిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. ఈ నవరాత్రి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో భాగంగా ఈరోజు అమ్మవారు సరస్వతి అవతారంలో ఉంటూ విద్యాబుద్ధులు ప్రసాదించే తల్లిగా పూజలందు కుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అర్కల అనంతస్వామి, స్థానిక బస్తీ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

## - 24 క్వింటాల్ల బియ్యం, ఒక సెల్ ఫోన్ స్వాధీనం




**మెట్ పల్లి / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 09 :** పిడిఎస్ రైస్ ను అక్రమంగా కొనుగోలు చేస్తూ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి బుధవారం మెట్ పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామ శివారులో నిందితునితో పాటు ఆటోలో ఉన్న 24 క్వింటల్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగామహమ్మద్ అబ్రార్ మోర్తాడ్ గ్రామానికి చెందిన వాడని. జగ్గాసాగర్ చుట్టుపక్క గ్రామాలలో తిరుగుతూ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్ర లోని ఉమ్రిలో ఉన్న వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు నిందితుడు తెలిపారని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# రైతుబంధు కుంభకోణం తహసిల్దార్ జయశ్రీ అరెస్ట్

## - జయశ్రీకి 14 రోజులు రిమాండ్






**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**గతంలో హుజూర్నగర్ తాసిల్దారుగా పనిచేస్తూ కుంభ కోణానికి పాల్పడ్డ తాసిల్దార్, ప్రస్తుతం నల్లగొండ జిల్లా అనుముల తాసిల్దార్ గా పనిచేస్తున్న జయశ్రీ,ధరణి ఆపరేటర్ జగదీష్ లను బుధవారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.హుజూర్నగర్, బూరుగడ్డ రెవిన్యూ పరిధిలో 36.23 ఎకరాలకు ధరణి ద్వారా పాసు పుస్తకాలు పొంది రైతుబంధు నిధులు స్వాహా చేశారు. రూ.14,63, 004 లక్షల రైతుబంధు నిధులు కాజేసిన తహసిల్దార్ జయశ్రీ మరియు ధరణి ఆపరేటర్ జగదీష్ బంధువుల పేరిట 2019లో పట్టాదారు పాసు బుక్కులు జారీ చేసిన తహసిల్దార్ జయశ్రీ. తహసిల్దార్ - పట్టాదారులు 50-50 రేషియోలో రైతుబంధు నిదులు పంచుకున్నారు.తహసీల్దార్ జయశ్రీ పై ధరణి ఆపరేటర్ జగదీష్ పై సెక్షన్ 420, 406, 409,120(బి), 468, 467 ఐపిసి సెక్షన్లు క్రింద కేసు నమోదు చేసినట్లుపోలీసులుపోలీసులు తెలిపారు.

# ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నారా.. అయితే బరువు తగ్గించే ఈ పండ్లు తినండి..!



శరీరంలో కొవ్వుకు కారణమయ్యే పదార్థాలను దూరం పెడుతూ, కొవ్వు తగ్గించే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. కొవ్వును తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు బాగా పనిచేస్తాయి. మరి కొవ్వు కరిగించే ఆ పండ్లేవో ఇప్పుడు తెలుసుకుందాం...

ఈ మధ్య కాలంలో చాలామంది బరువు పెరుగుతున్నారు. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లే ఈ సమస్యకు ప్రధాన కారణం. బరువు పెరగకూడదన్నా, పెరిగిన బరువును తగ్గించుకోవాలన్నా మన జీవన విధానంతోపాటు ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. అంటే శరీరంలో కొవ్వుకు కారణమయ్యే పదార్థాలను దూరం పెడుతూ, కొవ్వు తగ్గించే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. కొవ్వును తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు బాగా పనిచేస్తాయి. మరి కొవ్వు కరిగించే ఆ పండ్లేవో ఇప్పుడు తెలుసుకుందాం%ౌ

కమలా పండ్లు : ఈ పండ్లలో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. అంతేగాక విటమిన్ 'సి' పుష్కలంగా ఉంటుంది. అందుకే ఈ పండ్లను తినడంవల్ల సులువుగా బరువు తగ్గుతారు.

కివీ పండ్లు : శీతాకాలంలో మాత్రమే దొరికే ఈ పండ్లలో విటమిన్ సి, ఇ, ఫోలేట్, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కొలెస్టరాల్‌ను అదుపు చేసి బరువును తగ్గించడంలో ఈ పండ్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

ద్రాక్ష పండ్లు : ఈ ద్రాక్ష పండ్లలో కూడా నీటి శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ పండ్లు కూడా శరీర బరువు తగ్గించడంలో బాగా ఉపయోగపడుతాయి.

ఆపిల్ పండ్లు : ఈ పండ్లు తీసుకోవడంవల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అంతేగాక ఈ పండ్లలో నీటి శాతం అధికంగా ఉంటుంది. కాబట్టి ఈ పండ్లు తరచూ తినడంవల్ల కూడా సులువుగా బరువు తగ్గవచ్చు.

పుచ్చ పండ్లు : అధికంగా నీటి శాతం వుండే ఈ పండ్లను తినడంవల్ల అవలీలగా బరువు తగ్గుతారు. ఈ పండ్లలో కేలరీస్ చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి ఒంట్లోని కొవ్వు శాతం బాగా తగ్గుతుంది.

అరటి పండ్లు : ఏ సీజన్‌లో అయినా దొరికే ఈ పండ్లను తీసుకోవడం ద్వారా కూడా బరువు తగ్గొచ్చు. వీటిలో చక్కెర శాతం అధికంగా ఉండడంతో ఇవి తిన్న తర్వాత చాలాసేపటి వరకు ఆకలి వేయదు. పైగా వాటిలోని ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం శరీరానికి కావాల్సిన శక్తిని ఇస్తాయి. తక్కువ మోతాదులో తీసుకున్నా ఎక్కువ శక్తి పొందే అవకాశం ఉన్నందున వీటితో బరువు పెరిగే అవకాశమే లేదు.

బెర్రీ పండ్లు : యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ ఎక్కువగా ఉండే బెర్రీస్‌ని తీసుకోవడంవల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా శరీర బరువూ తగ్గుతుంది.

# నోటి దుర్వాసన ఇబ్బంది పెడుతోందా.. రోజూ ఉదయాన్నే ఈ పని చేయండి..!

మీరు ఎంత శుభ్రత పాటించినా, రోజూ ఉదయాన్నే శుభ్రంగా బ్రష్ చేసుకుంటున్నా నోటి నుంచి దుర్వాసన వస్తున్నదా..? ఈ సమస్య మీ ఒక్కరిదే కాదు. చాలా మందిని వేధిస్తున్నది. మీ నోటి దుర్వాసన కారణంగా ఎదుటి వ్యక్తులు మీకు దూరంగా ఉండి మట్లాడుతారు. ఇది మీకు అవమానంగా అనిపిస్తుంది. మరి ఇలాంటి సమస్య ఉండకూడదంటే మీరు కొన్ని చిట్కాలు పాటించాలి. దాంతో నోటి దుర్వాసన సమస్య నుంచి మీరు సులభంగా బయటపడవచ్చు.

నోటి దుర్వాసన సమస్య వేధిస్తున్నట్లయితే ఆ సమస్య పరిష్కారం కోసం రోజూ పుష్కలంగా నీళ్లు త్రాగాలి. నీళ్లు ఎక్కువగా తాగి మూత్ర విసర్జన చేస్తుండటం ద్వారా కడుపులోని మలినాలు తొలగిపోతాయి. దాంతో నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉంటుంది.ఉదయం బ్రష్ చేయగానే ఒక గ్లాస్ నీళ్లు తాగాలి. ఆ తర్వాత ఒక లవంగం నోట్లో వేసుకుని నమలాలి. ఇలా చేయడం వల్ల కూడా నోటి దుర్వాసన దూరమవుతుంది. అంతేకాదు ఉదయాన్నే ఖాళీ కడుపుతో లవంగాలను నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి.

# భార్యను కాలువలో తోసేసి ప్రమాదకరంగా చిత్రీకరించిన భర్త అరెస్ట్



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**భార్యను సాగర్ ఎడమ కాలువలో తోసేసి ప్రమాదకరంగా జరిగిందని చిత్రీకరించిన ఘటన నల్గొండ జిల్లా మిర్యాల గూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలంలో చోటుచేసుకుంది.వేములపల్లి మండలం రావువారిగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ పై అనుమానం పెంచుకొని ఆమెను తన బైక్ పై రావులపెంట గ్రామ శివారులోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ బ్రిడ్జి వద్దకు తీసుకొని పోయి అక్కడ ఆమెను బలవంతంగా కాలువలోనికి నెట్టివేసి చంపిన ఆమె భర్తను పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రావువారిగూడెం గ్రామానికి చెందిన పేరబోయిన సైదులు సుమారుగా 16 సంవత్సరాల క్రితం మిర్యాలగూడకు చెందిన కుమ్మరి అనూష అనే అమ్మాయిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వారికి ఒక కొడుకు, ఒక కూతురు సంతానం కలిగినారు. అనూష ప్రస్తుతం రావువారిగూడెంలో అంగన్వాడీ టీచర్ గా పనిచేయుచు కామేపల్లి అంగన్వాడి సెంటర్ కు ఇన్చార్జి కూడా పనిచేయుచున్నది.ఆమె భర్త నేరస్తుడు సైదులు గత కొన్ని రోజులుగా ఆమెను అనుమానిస్తూ పలుమార్లు ఆమెను కులం పేరుతో తిడుతూ,కొడుతూ, వేధించాడు. ఈ విషయంలో ఆమె కుటుంబ సభ్యులు పెద్దమనుషులతో కూడా పలుమార్లు పంచాయతీలు కూడా చేసి అతనికి హెచ్చరించి చెప్పినప్పటికీ అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు.ఆమె పై అనుమానంతో ఒక పథకం ప్రకారం.. ఈనెల 5వ తేదీన సాయంత్రం చీకటి పడే సమయంలో అతడు ఆమెను కామేపల్లి నుండి తన బండి పై ఎక్కించుకొని గొడవలు పడుతూ వస్తున్న క్రమంలో రావులపెంట గ్రామ శివారులోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ బ్రిడ్జి వద్దకు తీసుకొని పోయి అక్కడ బండి ఆపి ఆమెను చెంపపై కొట్టి బలవంతంగా కాలువలోనికి నెట్టివేసి చంపి ఎవ్వరికీ తనపై అనుమానం రాకుండా తన బండిని కూడా తానే కాలువలో పడవేసి అనంతరం అతడు కాలువలోకి దూకి ఈదుకుంటూ బయటకు వచ్చి ప్రమాదషవత్తు కాలువల్లో పడి చనిపోయినట్లు నమ్మించే యత్నం చేసాడు. మంగళవారం మృతురాలి శవం పొనుగోడు రిజర్వాయర్ పక్కన గల చిన్న చెరువులో తేలినది.ఇట్టి కేసుల్లో నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ రూలర్ సిఐ వీరబాబు, వేములపల్లి ఎస్సై డి. వెంకటేశ్వర్లు, మాడుపల్లి ఎస్సై కృష్ణయ్య, మరియు వారి సిబ్బంది నేరస్తుడిని అరెస్టు చేయడం జరిగింది.

# నవంబర్ 7,8,9 తేదీల్లో జరిగే 13వ మహాసభలు జయప్రదం చేయండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు) అక్టోబర్ 09 :**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) సీపీఎం ఆదిలాబాద్ జిల్లా 13వ ,మహాసభలు ఆదిలాబాద్ పట్టణంలోని బాసెట్టి మాధవ రావు స్మారక కేంద్రంలో జరగనున్నాయి .మహాసభలు జయప్రదం చేయాలని కోరుతు బుధవారం పార్టీ కార్యాలయంలో ప్రచార కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ, జిల్లా మహాసభలకు కేంద్ర ,రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా వ్యాపితంగా ఉన్న వందలాది మంది కార్యకర్తలు హాజరగుచున్నారు మొదటి రోజు పదివేల మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నాము అన్నారు అలాగే కార్మిక ,కర్షక ,ఉద్యోగ ,ఉపాధ్యాయ , చిరు వ్యాపారుల సమస్యల పరిస్కారం కోసం పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు . జిల్లాలో పేదలకు ఇండ్లస్థలాల కోసం ఉద్యమించి పట్టణంలో సుందరయ్య నగర్, రణదివే నగర్ , భగత్ సింగ్ నగర్ ,వరలక్ష్మి నగర్ , దుర్గానగర్ , లాంటి అనేక వార్డులు నెలకొల్పిన చరిత్ర సీపీఎం కు ఉందన్నారు . మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (సీసీఐ ) నీ పునరుద్దరిం చాలని రెండేళ్లుగా ఐక్య పోరాటాలు నిర్వహిస్తుంది . ఆదిలాబా నుండీ ఆర్మూర్ కు రైల్వేలైన్ , విమాశ్రయం ఏర్పాటు , టెక్స్టైల్స్ పరిశ్రమ స్థాపన , కేంద్ర యూని వర్సిటీ కోసం పోరాడుతున్నది గుర్తు చేశారు.నోరులేని మనుషులకోసం తన గళం విప్పుతున్నదన్నారు . ఆది వాసీ గుండెలకు రోడ్డు ,త్రాగునీరు ,విద్య ,వైద్యం సదుపా యాలకోసం ,దళితులకు అండగా పోరాడిన పార్టీ సీపీఎం అని అన్నారు.పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్ని ఉన్న అల్లుడి నోట్లో చని అన్న సందంగా జిల్లా అభివృద్ధికి నోచుకోలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు



.నిర్లక్ష్యానికి గురైన జిల్లా ను పారిశ్రామికంగా ,వ్యవసాయకంగా అభివృద్ధి చేసుకువడానికి ప్రజాఉద్యమాలు నిర్వహస్తు న్నాము. భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించ డానికి వేదిక కానున్న జిల్లా మహాసభల జయప్రదానికి శ్రేయోభిలాషులను కోరుతున్నామని, ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, అన్నమొల్ల కిరణ్ ,పూసం సచిన్ ,సీనియర్ నాయకులు బండి దత్తాత్రి ,జిల్లా కమిటీ సభ్యులు, ఆర్ మంజుల, నాయకులు ఆశన్న తదితరులు పాల్గొన్నారు .

# బుగ్గారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







**బుగ్గారం / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 09 :**బుగ్గారం పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకో వాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 గంటలు గస్తీ నిర్వ హించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబా టులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిది లోని ఉన్న గ్రామాల్లో దసరా పండుగను ప్రశాంతంగా, ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు కావలసిన భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎస్పీ వెంట సీఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మైదా మంచిదే అనుకుని అతిగా తింటున్నారా.. మీరు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవాలి..!

సాధారణంగా చాలామంది చపాతి, పరోట, రుమాలీ రోటి, తందూరీ రోటి లాంటి వాటిని ఇష్టంగా తింటుంటారు. అవి ఆరోగ్యానికి ప్రమాదం కాకపోయినా వాటి తయారీకి మైదాను ఎక్కువగా వాడితే మాత్రం ముప్పు తప్పదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇండ్లలో సంగతి ఎలా ఉన్నా బయట హొటళు , టిఫిన్ సెంటర్లలో మాత్రం మైదాను విపరీతంగా ఉపయోగిస్తుంటారు. మైదాపిండి గోధుమ పిండి కంటే తక్కువ ధరకు లభించడం, మైదాతో చేసే పదార్థాలు తెల్లగా, రుచిగా ఉండటం దాని అతి వినియోగానికి కారణం.

అయితే ఆరోగ్యానికి మంచిది కాదు కాబట్టి మైదా పిండితో చేసే పదార్థాలను తినే ముందు ఒకటికి రెండుసార్లు బాగా ఆలోచించాలని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు.

మిల్లులలో గోధుమ పిండిని బాగా పాలిష్ చేసి, వివిధ రసాయనాలను కలిపి మైదా పిండిని తయారు చేస్తారు. ఎక్కువగా పాలిష్ చేయడంవల్ల మైదాపిండికి మెత్తదనం, క్లోరైడ్ గ్యాస్, బైంజైల్ పెరాక్సైడ్ లాంటి రసాయనాల మిక్సింగ్‌వల్ల తెల్లదనం వస్తాయి. ఈ రసాయనాలు ఆరోగ్యానికి హానికరం. అందుకే చైనాతోపాటు, యూరప్ దేశాలు బెంజైల్ పెరాక్సైడ్ వాడకంపై నిషేధం విధించాయి. మైదాలో ఆరోగ్యాన్ని దెబ్బతీసే %యాశ్రీశ్రీశీఇఖఅ% అనే విషపూరితమైన రసాయనం కూడా ఉంటుంది.

మైదాతో అనర్థాలేమిటి..?

1. మనం తిన్న ఆహారం జీర్ణం కావాలంటే అందులో తప్పనిసరిగా ఎంతోకొంత పీచు పదార్థం ఉండాలి. కానీ మైదాలో పీచుపదార్థం జీరో. కాబట్టి మైదా త్వరగా జీర్ణం కాకుండా పేగుల్లో పేరుకుపోతుంది. దీనివల్ల పేగుల్లో పుండ్లు పడే ప్రమాదం ఉన్నది. అవి ముదిరితే క్యాన్సర్ లాంటి తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయి.

2. మైదా పిండిని గోడలకు పోస్టర్లను అంటించడానికి ఎక్కువగా ఉపయోగిస్తారు. ఎందుకంటే మైదాపిండిలోని జిగురు పోస్టర్లు గోడకు గట్టిగా అంటుకునేలా చేస్తుంది. మైదాతో చేసిన పదార్థాలను తిన్నప్పుడు అవి మన పేగులకు కూడా అలాగే అతుక్కుపోతాయి. దాంతో వాటిలో క్రిములు ఉత్పత్తయ్యి ఇన్ఫెక్షన్‌లను కలుగజేస్తాయి. 3. మైదాపిండివల్ల కిడ్నీల్లో రాళ్లు కూడా ఏర్పడతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా ఉన్నది. అంతేగాక మహిళలల్లో బ్రెస్ట్ సంబంధ సమస్యలు ఉత్పన్నమవుతాయి.

4. మైదాలో కేవలం పిండి పదార్థం మాత్రమే ఉండటంవల్ల పొట్ట వస్తుంది. ప్రొటీన్‌లు నామమాత్రంగా ఉంటాయి.

5. అదేవిధంగా మైదాలో గ్లైసిమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. దానివల్ల ఒంట్లో షుగర్ లెవల్స్ పెరిగే ప్రమాదం ఉంది.